రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతుంది..: సీపీఎం

- ఇండ్ల స్థలాలు చూపించాలని ఆర్డీఓ కార్యాలయంలో బైఠాయింపు

కందుకూరు, మార్చి 27. రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందని సీపీఎం మండల కార్యదర్శి బుట్టి బాలరాజ్ అన్నారు. రామోజీ ఫిలింసిటీలో ఇళ్ల కలాల కోసం వెళ్లిన సీపీఎం నాయకుల అక్రమ అరెస్టును, ఫార్మాసిటీ బాధిత రైతుల కోసం చేపట్టిన పాదయా త్రకు పోలీసులు అనుమతి నిరాకరించడాన్ని నిరసిస్తూ వారు గురువారం స్థానిక తాసీల్దార్

హైవేపై నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

కార్యాలయం నుంచి హైదరాబాద్-శ్రీశైలం హైవే వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో నిరసన తెలిపే హక్కు లేదా? అని ప్రశ్నించారు. రామోజీ ఫిలిం సిటీ లో పేదలు ఇళ్లస్థలాలు కోసం వెళితే సీపీఎం నాయకులు, పేదలను అక్రమంగా అరెస్టు చేయడం దారుణమన్నారు. అదేవిధంగా ఫార్మాసిటీలో భూములు కోల్పోయిన రైతు లకు అండగా పాదయాత్ర చేపట్టకుండా అను మతి ఇవ్వకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఆర్డీవో కార్యాలయంలో నిరసన

అనంతరం సీపీఎం నాయకులు, లబ్ధిదా రులు ఇళ్ల స్థలాలు చూపించాలని ఆర్డీవో కార్యాలయంలో గంటకుపైగా బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. బైఠాయించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి బాలరాజ్ మాట్లాడుతూ 2023లో 320 మందికి, 2007లో 183 మందికి పట్టా సర్టి ఫికెట్లు ఇచ్చారని కానీ ఇంతవరకు ఇంటి స్థలం చూపించలేదన్నారు. సీపీఎం పోరాట ఫలితంగా రెండు నెలల క్రితం సర్వేయర్ సర్వే నిర్వహించాని,అయినప్పటికీ ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కారం చూపలేదని పేర్కొ న్నారు. స్పందించిన ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి ఏప్రిల్ 15 లోపు సమస్యను పరిష్కరిస్తామని చెప్పడంతో వారు ఆందోళన విరమించారు.

ఆర్డీవో కార్యాలయంలో నిరసన తెలుపుతున్న ఇండ్ల స్థలాల లబ్ధిదారులు, సీపీఎం నాయకులు

ఆందోళన కార్యక్రమాల్లో పార్టీ మండల మాజీ కార్యదర్శి అంకగాళ్ల కుమార్, బీ. శ్రీని వాస్, చందు, శ్రీనివాస్, చందు,కృష్ణ, శ్రీశైలం, నరసింహ, అంజయ్య, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.సీఐటీయూ నాయ కులు సత్యం, లబ్ధిదారులు జంగమ్మ, ఆండా లు, లక్ష్మమ్మ, అంజమ్మ, ఇందిరమ్మ, రఘు బాయ్, షాహినా బేగం, రాధ, పాల్గొన్నారు.

అల్మాస్‌గూడలో హైడ్రా కూల్చివేతలు

- రోడ్లకు అడ్డంగా ఉన్న నిర్మాణాల తొలగింపు

బోయపల్లి ఎన్‌క్లేవ్‌లో హైడ్రా అధికారులను అడ్డుకుంటున్న భూ యజమానులు

బడంగ్‌పేట్, మార్చి 27: అల్మాస్‌గూడ పరిధిలోని బోయపల్లి ఎన్‌క్లేవ్ కాలనీ లే అవుట్‌లో రోడ్లను మూసివేయడంతో కాలనీ వాసులు హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు హైడ్రా అధికారులు గురు వారం రోడ్లకు అడ్డంగా ఉన్న బ్రిక్స్, జాలి, ఐరన్ రాడ్స్‌ను తొలగించారు. దాంతో స్థాని కంగా తీవ్ర ఉద్రిక్తత నెలకొన్నది. భూ యజ మానులకు అధికారుల మధ్య వాగ్వాదం చోటుచేసుకున్నది. అధికారులు, భూ యజ మానుల మధ్య తోపులాట జరిగింది. దీంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొన్నది. రోడ్డుకు అడ్డంగా ఉన్న వాటిని తొలగిస్తున్న క్రమంలో భూ యజమానులు జేసీబీకి అడ్డంగా పడుకు న్నారు. అధికారులు, సిబ్బంది భూ యజమా నులను పక్కకు లాగి కూల్చి చేశారు.

గంటల తరబడి వారి మధ్య మాటల యుద్ధం జరిగింది. భూ యజమానులు అడ్డు పడ్డప్పటికీ హైడ్రా అధికారులు రోడ్లకు అడ్డంగా ఉన్న వాటిని తొలగించారు. పార్కు స్థలానికి మున్సిపల్ అధికారులతో బోర్డు ఏర్పాటు చేయించారు.

ఫ్యూచర్ సిటీలో విలీనానికి ఓకే..

బడంగ్‌పేట్, మార్చి 27: మహే శ్వరం మండలంలోని గంగారాం తండా, సిరిగిరిపురం గ్రామాల్లో జేఏసీ నాయకులు గురువారం గ్రామస్తులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మహేశ్వరం మండలాన్ని ఫ్యూచర్ సిటీలో విలీనం చేయడానికి ప్రజలం తా ముక్తకంఠంతో మద్దతు తెలిపారు. తీర్మానపత్రాన్ని ఆమోదించారు. సమావేశంలో జేఏసీ అధ్యక్షుడు వత్తుల రఘుపతి, ప్రధాన కార్యదర్శి వర్కల యాదగిరిగౌడ్,గౌరవాధ్యక్షుడు కర్ణాటి మనోహర్, యాదీశ్, జేఏసీ సభ్యులు కే. చంద్రయ్య, సుదర్శన్ యాదవ్, ఆందియానాయక్, యాద య్యగౌడ్, దేశ్యానాయక్, శ్రీను, పాం డునాయక్, సూర్యనాయక్, నర్సింహ గౌడ్, నర్సింహయాదవ్,రమేశ్ అప్పా, టీ. యాదయ్య, పెంటయ్య, కరుణా కర్ తదితరులు పాల్గొన్నారు.

‘ఎల్ ఆర్ఎస్‌పై అధికారులు స్పష్టత ఇవ్వాలి’

ఘట్‌కేసర్, మార్చి 27: ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చే ఎల్ఆర్ఎస్ పథకం పై అధికారులు ప్రజలకు స్పష్టత యివ్వాలని ఘట్‌కేసర్ మున్సిపల్ కమిషనర్‌కు గురు వారం వినతిపత్రం అందజేశారు. పేద ప్రజలు ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించక పలు కారణాలతో తిరస్కరించి చెల్లించిన రుసుములో 10శాతం కోత విధించి ఇవ్వడం సరికాదన్నారు. ప్రజల పట్ల వివక్షత చూప కుండా ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించే ముందు భూమి పత్రాలను స్పష్టంగా చూసు కున్న తర్వాతనే చెల్లించేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో నాయకులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి, విక్రాంత్‌రెడ్డి, అనిల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఆటిజం, క్యాన్సర్‌పై విద్యార్థులకు అవగాహన

మేడ్చల్ : గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని సెయింట్‌పీటర్స్ ఇంజినీ రింగ్ కళాశాలలో గురువారం కళాశాల ఎన్ ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఆటిజం, క్యాన్సర్‌పై అవగాహన కల్పించారు. డాక్టర్ నబత్ లఖానీ, డాక్టర్ శ్యామా లఖానీ మాట్లా డుతూ క్యాన్సర్‌ను ప్రాథమిక దశలో గుర్తిస్తే నయం చేయవచ్చన్నారు. క్యాన్సర్ లక్ష ణాలు, నివారణపై అవగాహన విద్యార్థులకు కల్పించారు. ఆటిజం లక్షణాలు, చికిత్సపై అవగాహన కల్పించారు.

కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి శ్రీ టీవీ రెడ్డి, డైరెక్టర్ సరోజారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. చంద్రశేఖర్‌రెడ్డి, పీఆర్వో రవి సుధాకర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఆసం రాజేశ్ పాల్గొన్నారు.

ఖైదీలకు చట్టపరమైన హక్కులపై అవగాహన

- చంచల్‌గూడ జైలును సందర్శించిన స్టేట్ లీగల్ సెల్ సెక్రటరీ పంచాక్షరి

చంచల్‌గూడ మహిళా జైల్లో ఖైదీలతో మాట్లాడుతున్న తెలంగాణ స్టేట్ లీగల్ సెల్ సెక్రటరీ సీహెచ్ పంచాక్షరి తదితరులు

సైదాబాద్, మార్చి 27 : చంచల్‌గూడ మహిళా జైలును గురువారం రాష్ట్ర లీగల్ సెల్ అథారిటీ సెక్రటరీ సీహెచ్ పంచాక్షరి, సీనియర్ సివిల్ జడ్జి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కళార్చనతో కలిసి సందర్శించారు. ఈ సంద ర్భంగా ఆయన జైల్లో నెలకొన్న పరిస్థితులను పరిశీలించి ఖైదీలతో మాట్లాడి వారి సమస్య లను అడిగి తెలుసుకున్నారు. జైలు ప్రాంగ ణాన్ని పరిశీలించి, పరిశుభ్రమైన వాతావర ణంతో బాగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఖైదీలంతా తమకు సమస్యలు లేవని చెప్ప డంతో హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఖైదీ లకు చట్టపరమైన హక్కులపై అవగాహన కల్పించారు. జీవనోపాధి కోసం పలు నైపు ణ్యాలను నేర్చుకోవాలని సూచించారు. కార్య క్రమంలో జైలు సూపరింటెండెంట్ వెంకట లక్ష్మి శ్రీనాథ్,డిప్యూటీ జైలర్స్ సీహెచ్ విజయ, సంగీత తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ మోటివేషనల్ ట్రైనర్‌గా చిన్ని నీలిమ

ఆర్కేపురం, మార్చి 27 : ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఆంధ్రప్ర దేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులకు వ్యక్తిత్వ వికాసంలో 54 రోజుల ఆన్లైన్ శిక్షణ తరగతుల అనం తరం రెండు రోజులపాటు వర్క్‌షాప్ నిర్వహించారు. ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండర్ డాక్టర్ గంపా నాగేశ్వర్‌రావు, నేషనల్ సెక్రెటరీ రామచంద్రుడు, నేష నల్ వైస్ ప్రెసిడెంట్ మాధవి, ప్రముఖ సినీ యాక్టర్ మోటివేషనల్ స్పీకర్ కేవీ ప్రదీప్ పాల్గొన్నారు. వారి చేతుల మీదుగా శిక్షణలో అద్భుత ప్రతిభ కన బరిచిన కొత్తపేటకు చెందిన చిన్ని నీలిమ ఉత్తమ మోటివేషనల్ స్పీకర్, ట్రైనర్‌గా ప్రశంసాపత్రం అందుకు న్నారు. నీలిమ సేవలు విద్యార్థులకు, సమాజానికి చాలా అవసరమన్నారు.

ప్రతి ఒక్కరూ నీటి సంరక్షణకు పాటుపడాలి

హయత్‌నగర్ ఉన్నత పాఠశాలలో జల సంరక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

హయత్ నగర్, మార్చి 27 : నీటి సంర క్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని హయత్ నగర్ జలమండలి మేనేజర్ రాజు పిలుపుని చ్చారు. సీడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జలమండలి సౌజన్యంతో గురువారం హయత్‌నగర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రపంచ జల దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జలమండలి మేనేజర్ రాజు హాజరై మాట్లాడుతూ.. నీటి వృథాను అరిక ట్టడంలో విద్యార్థులు బాధ్యత వహించి తల్లి దండ్రులు, ఇతర గృహాల నీటి పొదుపును వివరించాలన్నారు. ప్రతి ఇంటి ఆవరణంలో ఇంకుడుగుంత ఉండేలా చూడాలని కోరారు. విద్యార్థులతో నీటిని వృథా చేయకుండా ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వర్షపు నీటి సంరక్షణకు ఏర్పాటు చేసిన ఇంకుడు గుంతను తిరిగి పునరుద్ధరించారు.

కార్యక్రమంలో సీడ్ స్వచ్ఛంద సంస్థ సీఈఓ ఎస్. నాగబ్రహ్మచారి, మేనేజర్ రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇందిర, ఉపాధ్యాయులు, జలమండలి ఏటీఓ, సిబ్బంది పాల్గొన్నారు.

పేదలపై ఇంటి పన్నుల భారాన్ని తగ్గించండి

సమావేశంలో మాట్లాడుతున్న అందెల శ్రీరాములు

బడంగ్‌పేట్, మార్చి 27: కాంగ్రెస్ ప్రభుత్వం చేతనైతే పాత బస్తీలో పన్నులు వసూలు చేయాలని బీజేపీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి అందెల శ్రీరాములు సవాల్ విసిరారు. మహేశ్వరం నియోజకవర్గం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో భారీగా పెంచిన ఇంటి పన్నులు తగ్గించాలని బీజేపీ మీర్‌పేట్ అధ్యక్షుడు భిక్షపతిచారి, ముఖేశ్ ముదిరాజ్, నర్సింహారెడ్డి ఆధ్వర్యం లో గురువారం నిరసన కార్యక్రమం చేప ట్టారు. పెంచిన ఇంటి పన్నుల భారం తగ్గిం చాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేద, మధ్య తరగతి ప్రజలపై ఇంటి పన్నుల రూపంలో కాంగ్రెస్ ప్రభుత్వం పెను భారం మోపుతుందని ధ్వజ మెత్తారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 15 నెలల్లో ఇంటి పనులు అధికంగా పెంచిందన్నారు. దమ్ముంటే పాతబస్తీలో అధి కారులను ఇంటింటికి పంపించి పన్నులు వసూలు చేసేలా ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. పెంచిన ఆస్తి పన్నును వెంటనే తగ్గించకపోతే తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పెం డ్యాల నరసింహ, గోవర్ధన్‌రెడ్డి, నీలారవి నాయక్, సబితారాజశేఖర్‌రెడ్డి, రవినాయక్, హరినాథ్‌రెడ్డి, కృష్ణారెడ్డి, బాలకృష్ణ, శ్రవణ్‌కు మార్, భీమ్‌రాజ్, గౌరీశంకర్, అనితాప్రభా కర్‌రెడ్డి, మల్లేశ్‌ముదిరాజ్, విజయలక్ష్మి, రాజు, బీజేపీ నాయకులు మధు, సోమేశ్వర్, ప్రభాకర్, తిరుపతిరెడ్డి, రాఘవేందర్ ముది రాజ్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం..

నేదునూరులో పంటలను పరిశీలిస్తున్న మండల ఉద్యానవన అధికారి సౌమ్య

కందుకూరు, మార్చి 27 : పంటలు నష్టపోయిన రైతులను ఆదుకుంటా మని మండల ఉద్యానవన శాఖ అధి కారి సౌమ్య తెలిపారు. ఇటీవల కొన్ని గ్రామాల్లో కురిసిన వడగండ్ల వానకు దెబ్బతిన్న పండ్ల తోటలు, కూరగా యల సాగును పరిశీలించారు. గురు వారం నేదునూరు గ్రామంతో పాటు వివిధ గ్రామాల్లో పంటలను పరిశీలిం చారు. క్షేత్రస్థాయిలో పంటలను పరిశీ లించి రైతులు ఎంత మేరకు నష్టపో యారో వివరాలను సేకరిస్తున్నట్లు తెలి పారు. నివేదికను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళుతున్నట్లు చెప్పారు. నష్ట పోయిన రైతులు ఆందోళన చెందవద్దని ప్రభుత్వపరంగా ఆదుకుంటానని వివ రించారు. కార్యక్రమంలో రైతులు పడ మటి సురేందర్‌రెడ్డి, గంగుల సురేం దర్‌రెడ్డి, శంకరయ్య పాల్గొన్నారు.

రంజాన్ పండుగను ప్రశాంతంగా కోవాలి

లేమూరులో ఇఫ్తార్ విందులో పాల్గొన్న కౌశిక్‌రెడ్డి, ముస్లింలు

కందుకూరు, మార్చి 27: రంజాన్ పండు గను ముస్లింలు ప్రశాంతంగా జరుపుకోవా లని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కుమా రుడు, బీఆర్ఎస్ యువజన నాయకుడు కౌశిక్‌రెడ్డి అన్నారు గురువారం సాయంత్రం మండలంలోని లేమూరు గ్రామంలో మైనా రిటీ మాజీ అధ్యక్షుడు నసీర్ అహ్మద్ ఏర్పా టు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొని మాట్లాడారు. రంజాన్ మాసంలో ముస్లింలు పవిత్రంగా ఉంటారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రంజాన్ తోఫా ఇవ్వకపోవడం విచారకరమన్నారు. మాజీ సీఎం కేసీఆర్‌కు మైనార్టీల పట్ల ఎంతో ప్రేమ చూపారని తెలి పారు. అనంతరం మైనార్టీ నాయకులు ఆయ నను ఘనంగా సన్మానించారు. కార్యక్ర మంలో బీఆర్ఎస్ నియోజకవర్గ మైనారిటీ ఉపాధ్యక్షుడు దావూద్, జిల్లా నాయకుడు మీనాక్షి పటేల్, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఆదిల్,సయ్యద్‌ఇమ్రాన్, ప్రభాకర్, రియాజ్, ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు.

పాస్టర్ ప్రవీణ్ హత్య కేసులో నిందితులను శిక్షించాలి

సైదాబాద్, మార్చి 27 : పాస్టర్ ప్రవీణ్‌ను దారుణంగా హతమార్చిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఆస్ట్రేలియా క్రైస్తవ తెలుగు సంఘాల అధ్యక్షుడు ఎం. విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి జయపాల్, యాకత్‌పుర నియోజకవర్గ పాస్టర్ల అసోసియేషన్ ప్రతినిధి నల్లిమెల్లి మోజెస్ గురువారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. క్రైస్తవ గొంతుగా సమాజం పక్షాన నిలబడిన బ్రదర్ ప్రవీణ్ పగ డాల మరణ వార్త తమను దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. ప్రవీణ్ కుటుంబా నికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కేసును ప్రభుత్వం వేగంగా విచారణ జరిపించి వాస్తవాలను ప్రజలకు తెలి యజేయాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్రైస్త వులకు రక్షణ కల్పించాలని కోరారు. ప్రవీణ్ హంతకులను తక్షణమే అరెస్టు చేసి శిక్షించాలని వారు కోరారు.

నల్లా అక్రమ కనెక్షన్లపై కొరడా

మేడ్చల్ : నల్లా అక్రమ కనెక్షన్ల పై మున్సిపాలిటీ కొరడా ఝుళిపించింది. మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని అత్వెల్లి లో గురువారం మున్సిపాలిటీ అధికారులు సిబ్బంది అక్రమ నల్లా కనెక్షన్ల ఫిర్యాదుపై తనిఖీలు నిర్వహిం చారు. ఈ తనిఖీల్లో పలువురు ఇళ్లల్లో ఒకటికి మించి కనెక్షన్లు ఉన్నాయని, వాటిలో కొన్ని అక్రమంగా తీసుకు న్నట్టు గుర్తించి వాటిని తొలగించారు.

‘రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తు చేసుకోండి’

మేడ్చల్ /శామీర్‌పేట : రాజీవ్ యువ వికాసం పథకానికి అర్హులంతా మీ సేవా కేంద్రాల్లో ఏప్రిల్ 5 లోగా దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో వసంతలక్ష్మి, మూడుచింతపల్లి ఎంపీ డీవో గీతారెడ్డి సూచించారు. గ్రామీణ అభ్యర్థుల వార్షికాదాయం రూ.1,50 లక్షల లోపు ఉండాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చ న్నారు. వ్యవసాయేతర పథకాలకు 21 -55 ఏండ్ల లోపు, వ్యవసాయ, అను బంధ రంగాల పథకాలకు 21-60 లోపు ఉన్న వారు అర్హులని తెలిపారు.

ఘనంగా ఉగాది ఉత్సవాలు

పంచాంగ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అహోబిల రామానుజ జీయర్‌స్వామి తదితరులు

మన్సూరాబాద్, మార్చి 27: డివిజన్ పరిధి చంద్రపురికాలనీలోని శ్రీ వైష్ణవ సద నంలో గురువారం శ్రీవైష్ణవ సేవా సంఘం, ఎస్వీఎస్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో విశ్వా వసు నామ సంవత్సర ఉగాది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. శ్రీ త్రిదండి అహో బిల రామానుజ జీయర్‌స్వామి, శ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్‌స్వామి ముఖ్య అతిథులుగా పాల్గొని పంచాంగ పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఉగాది పుర స్కార గ్రహీతలైన కవులు, వేదపండితులకు, శతాధిక వృద్ధురాలును ఘనంగా సన్మానిం చారు. సంగం సాంస్కృతిక సలహాదారుడు, ప్రఖ్యాత గాయకుడు కే. రామాచార్యులు తన గానంతో శ్రోతలను విశేషంగా అలరించారు. విశ్వావసు నామ సంవత్సరంలో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. శ్రీ వైష్ణవ సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర శాఖ అధ్య క్షుడు శృంగారం తిరువేంగలాచార్యులు అధ్య క్షతన జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీ వైష్ణవ సేవా సంఘం గౌరవ సలహాదారుడు డాక్టర్ సముద్రాల వేణుగోపాలాచార్యులు, కార్పొరే టర్ కొప్పుల నరసింహారెడ్డి, మాజీ కార్పొరే టర్ కొప్పుల విఠల్‌రెడ్డి, విశ్వహిందూ పరిషత్ కేంద్ర అధికార ప్రతినిధి శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

డేవిడ్ ఫ్రాన్సిస్‌కు మాస్టర్స్ గేమ్స్ అవార్డు

నేరేడ్‌మెట్ : రాష్ట్ర స్థాయిలో బంగారు పథకాలు సాధించినందుకుగాను డేవిడ్ ఫ్రాన్సిస్‌కు మాస్టర్స్ గేమ్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అవార్డ్‌ను అందిస్తున్నామని అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ అన్నారు. గురువారం ఎల్బీ స్టేడియంలోని ఒలింపిక్ భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డేవిడ్ ఫ్రాన్సిస్‌కు అవార్డు అందజేశారు. కార్యక్రమంలో మాస్టర్స్ గేమ్స్ అసోసియే షన్ ఆఫ్ తెలంగాణ కార్యదర్శి రామా రావు, ఒలింపిక్స్ కార్యదర్శి మల్లారెడ్డి, ఆల్ ఇండియా మాస్టర్స్ అసోసియేషన్ వైస్ చైర్మన్ జీవన్‌రెడ్డి క్రీడాకారులు డేవిడ్ ఫ్రాన్సిస్‌ను సన్మానించారు.

అట్టహాసంగా నాగార్జున పాఠశాల స్నాతకోత్సవం

వనస్థలిపురం, మార్చి 27 : హస్తినా పురం నాగార్జున మాంటిస్సోరీ స్కూల్‌లో గురువారం స్నాతకోత్సవాన్ని అట్టహాసంగా నిర్వహించారు. చిన్నారులు నల్లగౌన్లు, టోపీలు ధరించి ఆకట్టుకున్నారు. నాగార్జున విద్యాసంస్థల వైస్ చైర్‌పర్సన్ గుమ్మకొండ రజినీవిఠల్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. బాల్యాన్ని కాపాడుతూనే విద్యా బోధన చేస్తున్నామన్నారు. చిన్నారుల్లో మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడానికి కృషి చేస్తు న్నామన్నారు. అనంతరం చిన్నారుల సాం స్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.విజయ్‌కుమా ర్‌రావు, ఇన్‌చార్జిలు సవిత, పుష్పలత, అరుణ, దివ్య, ప్రియాంక, ఉషశ్రీ, ఉపా ధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాలకు దక్కని సామాజిక న్యాయం

కుల సంఘాల నాయకులతో కలిసి అభివాదం చేస్తున్న అజిత్ పాషా, అరవింద్‌కుమార్ గౌడ్, గుజ్జ కృష్ణ, జనార్దన్, రాజు తదితరులు

కాచిగూడ, మార్చి 27: దేశంలోని బడుగు, బలహీన వర్గాలకు సామాజి కన్యాయం దక్క లేదని మాజీ రాజ్యసభ సభ్యుడు అజిత్ పాషా అన్నారు. ఓబీసీ డెమోక్రటిక్ జేఏసీ అధ్యక్షుడు కోలా జనార్దన్, గుజ్జ కృష్ణ, సంయుక్త ఆధ్వ ర్యంలో అఖిలపక్ష సమావేశం గురువారం కా చిగూడ అభినందన్ హోటల్లో నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అ జిత్ పాషా, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి అర వింద్ కుమార్‌గౌడ్, హైకోర్టు న్యాయమూర్తి టి. రాజు, వెంకటేశం హాజరయ్యారు. అనం తరం అజిత్ పాషా మాట్లాడుతూ.. దేశంలోని బీసీలు అసమానతలకు గురవుతున్నారని ఆవే దన వ్యక్తం చేశారు. రాజకీయ పార్టీలన్నీ కులాల జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇ వ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర, ప్రభు త్వాలు మంత్రి పదవులు, నామినేటెడ్ పద వులు జనాభా ప్రకారం కల్పించాలన్నారు.

ఘనంగా శ్రీనిధి గ్లోబల్ స్కూల్ వార్షికోత్సవం

ఆర్కేపురం, మార్చి 27 : కల్తీ ఆహారం, పర్యావరణ కాలుష్యం విద్యార్థుల శారీరక, మానసిక ఎదుగుదలపై తీవ్ర ప్రభావం చూ పుతున్నాయని ఫారెస్ట్ రిటైర్డ్ చీఫ్ కన్జర్వేటర్ బోపిశెట్టి శ్రీనివాస్ అన్నారు. గురువారం శ్రీనిధి గ్లోబల్ స్కూల్ వార్షికోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తల్లిదండ్రులు పర్యావరణ పరిరక్షణకు అనుసరించాల్సిన పద్ధతులను విద్యార్థులకు తెలియపరుస్తూ వారిలో సామాజిక స్పృహ కలిగించాల న్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని మానివేయాలని సూచించారు. కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి మాట్లాడుతూ.. విద్యార్థులు భవిష్యత్‌లో సమాజానికి ఉపయోగపడే ఉన్నతమైన పౌరులుగా ఎదగాలన్నారు.

అనంతరం విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకు న్నాయి. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సర్దార్ పురుషోత్తమరావు, సంస్కృతి స్కూల్ చైర్మన్ ఎం. లక్ష్మణ్, సాయిరాం స్కూల్ చైర్మన్ నల్లపాటి వెంకటే శ్వరరావు, కొల్లి లక్ష్మణ్, డైరెక్టర్లు రాహుల్, భార్గవి, ప్రిన్సిపాల్ జానకి, విద్యార్థులు, తల్లి దండ్రులు పాల్గొన్నారు.

నిలోఫర్ దవాఖానలో స్టెరిలైజేషన్ ఆటోక్లేమ్ మిషన్ ప్రారంభం

తెలుగు యూనివర్సిటీ, మార్చి 27: నిలోఫర్ దవాఖానలో సీఎస్ఎస్‌డీ విభాగంలో స్టెరిలైజేషన్ ఆటోక్లేమ్ మిషన్‌ను సూపరింటెండెంట్ డాక్టర్ రవికు మార్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దవాఖానలో పేద, మధ్య తరగతి ప్రజ లకు అధునాతన వైద్య సేవలు అందిం చేందుకు సాంకేతికతతో కూడిన పరిక రాలను సమకూర్చి రోగ నిర్ధారణ చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సీఎస్ఆర్ఎంఓ డాక్టర్ నాగజ్యోతి, అసిస్టెంట్ డైరక్టర్ అడ్మిన్ పావని, డిప్యూటీ సీఎస్ఆర్ఎంఓ డాక్టర్ శంకర్‌నాయక్, డాక్టర్ లాలూ ప్రసాద్ రాథోడ్, ఆర్ఎంఓలు డాక్టర్ స్రవంతి, సీతారాములు, శ్రీనివాస్, రమ్య, నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్-2 సముద్ర, స్టాఫ్ నర్సు కవిత తదితరులు పాల్గొన్నారు.

భూపేశ్‌గుప్తా నగర్‌లో ఇఫ్తార్ విందు

ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న కార్పొరేటర్ సుజాతనాయక్

వనస్థలిపురం, మార్చి 27 : హస్తినాపురం డివిజన్ భూపేశ్‌గుప్తా నగర్ మజీద్ వద్ద గురువారం ఇఫ్తార్ విందు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాతనాయక్ హాజరై ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలి పారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గంగా జమున తెహజీబ్ అనే సంస్కృతి తెలంగాణలో విరాజిల్లుతుందన్నారు. కుల మతాల కతీతంగా ప్రజలంతా ఒక్కటేన న్నారు. రంజాన్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్ర మంలో నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మహ్మద్ సయీద్ పాషా, రంజిత్‌గౌడ్, శివారెడ్డి, హకీమ్, షాకీర్, రహీం, ఇబ్రహీం, మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

పేద ముస్లిం మహిళ లకు చీరల పంపిణీ

చంపాపేట, మార్చి 27: రంజాన్ పండ